COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 10.04.2021

# ప్రయివేటు లెక్చరర్స్, సిబ్బందిని ఎందుకు మరిచారు?
# వారికి కూడా సహాయమందించి ఆదుకోవాలి

రాష్ట్రంలో కరోనా ఉధృతి కొనసాగుతున్నందున ప్రయివేటు స్కూల్స్ మూతపడడంతో వేతనాలు లేక ఉపాధ్యాయులు, సిబ్బంది కుటుంబాలు జీవించడమే కష్టం కావడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల నాగార్జునసాగర్‌లో ఇలాంటి ఘటన చోటుచేసుకున్నది. ఈ నేపథ్యంలో గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాకులకు, సిబ్బందికి ప్రతి నెలా నగదుతో పాటు, సన్నబియ్యం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం కొంత ఉపశమనం కలిగిస్తున్నది. అదే విధంగా ప్రయివేటు కళాశాల్లో పనిచేసే లెక్చరర్స్ మరియు సిబ్బందికి కూడా జీతాలు లేకపోవడంతో ఆ కుటుంబాలు పస్తులుంటున్నాయి. రోజువారీ కూలీలుగా, ఉపాధి కూలీలుగా, ఆటో డ్రైవర్లుగా మరడంతో ఆ కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉన్నది.

కాబట్టి రాష్ట్రంలోని గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి రాష్ట్ర పభుత్వం ప్రకటించిన నగదు మరియు సన్నబియ్యం సహాయాన్ని ప్రయివేటు కళాశాలల లెక్చరర్స్‌కు మరియు సిబ్బందికి కూడా వర్తింపచేసి వారి కుటుంబాలని ఆదుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి